

మెగా డిఎస్‌సి ప్రకటించాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అదిగో డీఎస్సీ ఇదిగో డీఎస్సీ అంటు నిరుద్యోగులను నయవంచన చేసిందని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని విజయవాడ ధర్నా చౌక్ వద్ద 36 గంటల నిరసన దీక్షలు చేపట్టారు. ఈ దీక్షను తూర్పు పశ్చిమగోదావరి జిల్లా శాసన మండలి సభ్యులు ఐ.వెంకటేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ జయచంద్ర రాష్ట్రంలో 1.88లక్షల ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట కేవలం 1. 69లక్షలు మాత్రమే ఉన్నారని, దాదాపు 18,520 ఖాళీగా ఉన్నాయని, ఇవే కాక ఈనెల చివరి నాటికి మరో 5వేలమంది ఉపాధ్యాయులు రిటైర్ అవుతున్నరని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 117జీవో పేరుతో మరో 10వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందని గుర్తు చేశారు. తెలుగు మీడియం తీసివేసి 15వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిన ఘనత జగన్మోహనరెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం విద్యాసంస్థల్లోనూ ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

చావో రేవో తేల్చుకుంటాం..!

అటవీ కార్మికుల నిరవధిక దీక్ష ప్రారంభం / వెల్లువెత్తిన ప్రజాసంఘాల సంఘీభావం

మేము సైతం: భూమన్, రాయలసీమ అధ్యయనాల సంస్థ అధ్యక్షులు

అటవీ కార్మికుల పోరాటం న్యాయమైంది. పలుమార్లు నేనూ ఉన్నతాధికారులతో మాట్లాడాను. సిఐటియు ఆధ్వర్యంలోనూ పోరాడుతూనే ఉన్నారు. విజ్ఞప్తులు చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోకపోవడం అమానుషం. సమస్య పరిష్కరించని పక్షంలో నేను సైతం దీక్షలో పాల్గొనాల్సి వస్తుంది.

ప్రజాశక్తి - తిరుపతి

ఒకటి కాదు రెండు కాదు 38 నెలలుగా రిలేదీక్షలు చేస్తూ పోరాడుతూనే ఉన్నాం..విసిగిపోయాం.. అలిసిపోయాం.. అయినా టిటిడికి కనికరం లేదు.. శ్రీవారి చెంత అధర్మం రాజ్యమేలుతోంది.. చావోరేవో తేల్చుకుంటాం' అంటూ టిటిడి అటవీ కార్మికులు తొమ్మిది మంది సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి నేతృత్వంలో నిరవధిక దీక్షలకు పూనుకున్నారు. మాజీ ఎంపి పెనుమల్లి మధు, మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం, రాయలసీమ అధ్యయనాల సంస్థ అధ్యక్షులు భూమన్,విశ్రాంత న్యాయమూర్తి గుర్రప్ప, సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి, రిపబ్లికన్ పార్టీ నేత పి.అంజయ్య, జనసేన నేత కిరణ్‌రాయల్, సిపిఐఎంఎల్ నేత ఆర్.హరిక్రిష్ణ, ఆప్ నేత నాగేష్, బిఎస్‌పి నేత విజయ్‌కుమార్ దీక్షల్లో ఉన్న నేతలకు పూలమాలలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు.

టిటిడి అటవీ కార్మికులకు మద్దతుగా కందారపు మురళి చేపట్టిన నిరవధిక దీక్షలో అటవీ కార్మికుల యూనియన్ నేతలు కే. సురేష్, బి ఈశ్వర్ రెడ్డి, ఏ. పురుషోత్తం, బి.

ఎపిడబ్ల్యుజెఎఫ్ మద్దతు

మునికష్ణయ్య, ఏ. కష్ణమూర్తి, ఆర్. విశ్వనాథం, ఏ. రామ్మూర్తి రెడ్డి, వై. శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ బ్యాంక్ ఛైర్మన్ టిజీ వెంకటకష్ణ, పూర్వ విద్యార్థుల సంఘం నేతలు అర్జున్, జయచంద్ర, శ్రీనివాసులు, సిఐటియు నేతలు టి.సుబ్రహ్మణ్యం, కే. వేణుగోపాల్, ఆర్ లక్ష్మీ, ప్రసాదరావు, వాణిశ్రీ, పద్మలీల, పుల్లయ్య, మునిరాజ, బుజ్జీ, టీటీడీ నేతలు ప్రసాదరావు, వెంకటేష్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక దీక్షలకు పాత్రికేయుల మద్దతు

అటవీ కార్మికుల నిరవధిక దీక్షకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా శాఖ మద్దతు ప్రకటించింది. సీనియర్ జర్నలిస్టు శ్రీధర్, వళిగళం గోపి, సిఎస్ ప్రసాద్, వాణి తదితరులతో పాటు పలువురు పాత్రికేయులు సంఘీభావం ప్రకటించారు.

చావోరేవో తేల్చుకుంటాం : వై.శ్రీనివాసులు

న్యాయం కోసం దశాబ్దాల తరబడి పోరాటం చేసి అలిసిపోయాం. మూడేళ్లుగా డిఎఫ్ఒ కార్యాలయం వద్ద దీక్షలు చేపట్టినా మావైపు కన్నుత్తి కూడా చూడలేనంత బిజీగా పాలకమండలి పెద్దలు ఉన్నారు. మాకు ఓపిక నశించింది. చావోరేవో తేల్చుకోడానికి సిద్ధమయ్యాం. న్యాయం జరిగేంత వరకూ ఉద్యమిస్తాం. వెనుకంజ వేసే ప్రసక్తే లేదు.

కార్పొరేషన్‌లో కలపడం న్యాయమా? : ఈశ్వర్‌రెడ్డి

అటవీ విభాగంలో పనిచేస్తున్న 362 మంది కార్మికులకు వెంటనే టైం స్కేల్ వర్తింపజేయాలని 2019లో టిటిడి పాలకమండలి తీర్మానించింది. యాజమాన్యం సూచన మేరకే సొసైటీలు ఏర్పాటు చేసుకున్న తమను కాదని కేవలం 162 మందికి మాత్రమే ఏకపక్షంగా పర్మినెంట్ చేసి మిగిలిన రెండు వందల మందిని కార్పొరేషన్‌లో కలిపేందుకు నిర్ణయించారు. టిటిడికి ఇది తగునా?

జూనియర్లను పర్మనెంట్ చేయడమేంటి?: ఎ.కృష్ణమూర్తి

టిటిడి ఫారెస్ట్ విభాగంలో 30 ఏళ్లుగా పనిచేస్తున్న సీనియర్లను పక్కనపెట్టి పదేళ్లపాటు బ్రేకప్ సర్వీసు ఉన్న వారిని పర్మినెంట్ చేయడమేంటి?. అధికార పార్టీ పెద్దలకు అనుకూలంగా ఉన్న వాళ్లను మాత్రమే రెగ్యులరైజ్ చేసి నిస్వార్థంగా, నిజాయితీగా పని చేస్తున్న మా పొట్ట కొట్టడం దుర్మార్గం కాదా?. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకొని మాకు న్యాయం చేయాలి. లేకుంటే తగిన మూల్యం తప్పదు.

మాపై కరుణ లేదాయె: రామ్మూర్తి రెడ్డి

తాను కార్మిక పక్షపాతి అని చెప్పుకునే టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి మాపై కరుణ లేక పోతోంది. ఆయన బాధ్యతలు చేపట్టి ఐదు నెలలు అవుతున్నా, ప్రతిరోజు ఆయన మా దీక్షాస్థలి నుంచే వెళుతున్న మా కార్మికుల గోడు ఆయనకు పట్టడం లేదు. ఆయన తనయుణ్ణి ఎమ్మెల్యేగా గెలిపించమని తిరుపతి నగరం అంతా తిరుగుతున్న ఆయనకు మా దగ్గరకు వచ్చేందుకు తీరిక దొరకకపోవడం దారుణం.

కార్మికుల కడుపు మండుతోంది: సురేష్

మూడు దశాబ్దాలుగా శ్రీవారినే నమ్ముకుని సేవలందిస్తున్న అటవీ కార్మికుల గోడు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న టీటీడీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి, అధికారుల పక్షపాత ధోరణి చూస్తుంటే మా కడుపు రగిలిపోతోంది. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చినా, టిటిడి బోర్డులో తీర్మానాలు జరిగినా, రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా, మాకు మాత్రం న్యాయం జరగలేదు. మాకు న్యాయం జరిగేంత వరకు వెనుకడుగు వేయబోము.

మూడేళ్లుగా రోడ్డుపైనే ఉన్నాం: పురుషోత్తం

ఆ వెంకన్న స్వామినే నమ్ముకుని పనిచేస్తున్న మేము మూడేళ్లుగా మా కుటుంబాలతో సహా, పసి బిడ్డలను ఎత్తుకుని న్యాయం కోసం రోడ్డుపైనే పడి ఉన్నాం. ఐఎఎస్, ఐపీఎస్, పాలకమండలి పెద్దలు, ఎమ్మెల్యేలు మారుతున్నా మా సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.కార్మిక పోరాటానికి భయపడి బోర్డు సమావేశాన్ని సైతం కన్యాకుమారిలో జరుపుకున్న రోజుల్ని పాలక పెద్దలు మర్చిపోకూడదు.

మాది ధర్మపోరాటం: ముని కృష్ణయ్య

ధర్మో రక్షో రక్షతి అని నిత్యం ప్రచారం చేసే తిరుమల తిరుపతి దేవస్థానం పై అటవీ కార్మికులు చేస్తున్నది ధర్మపోరాటమే. అందుకే అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు కార్మిక నేతలు నగరవాసులు పెద్ద ఎత్తున మా ఈ పోరాటానికి సంఘీభావం తెలిపారు. తిరుమలలో అధర్మ పాలన సాగిస్తున్న ఈ అధికారులు, పాలకులకు కనువిప్పు కలిగేలా మాయి పోరాటం ఉండబోతోంది. ఎర్ర జెండా ఉందన్న ధైర్యంతోనే మా ఈ 200 కుటుంబాలు ధర్మపోరాటానికి సిద్ధమై ఆమరణ దీక్షలకు దిగాము.

న్యాయం గెలిచేవరకూ పోరాటం : విశ్వనాథం

న్యాయం కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్న మా అటవీ కార్మికుల గాథలు చూసి చలించిపోయి మాకు అండగా నిలిచిన, నిలుస్తున్న అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాల నేతలకు, కార్మిక నేతలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. మా సమస్య పరిష్కారం అయ్యేంతవరకు మా వెన్నంటే ఉండి, అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని అభ్యర్థిస్తున్నాం. న్యాయం గెలిచి తీరుతుందన్న నమ్మకం మాకుంది. స్వయానా రిటైర్ జడ్జే కోర్టులో సైతం న్యాయం తప్పక గెలుస్తుందని చెప్పారు.

సిఎంకు లేఖ రాస్తా : పి.మధు

టీటీడీలో హెల్త్ విభాగంలోనూ, ఎఫ్ఎంఎస్ విభాగంలోనూ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడానికి టెండర్లలో కొత్త నిబంధనల వల్ల కార్మికులు నష్టపోతారని, శనివారం తిరుపతికి విచ్చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు పి. మధుకు సిఐటియు నేతలు వినతి పత్రం సమర్పించారు. నేతలు టి సుబ్రహ్మణ్యం, కే వేణు, పి బుజ్జి, టిటిడి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నేతలు ఎన్. రఘు, డి .పార్థసారథి రెడ్డి నిబంధనలను వివరించారు. కొత్త నిబంధనల వల్ల ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులు వీధుల పాలు కాక తప్పదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు పి మధు మాట్లాడుతూ నిబంధనలపై సిఎంకు లేఖ వస్తానని తెలిపారు.

అరవింద ఆస్పత్రికి వాహనం విరాళం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

అరబిందో ఫార్మాఫౌండేషన్, తిరుపతిలోని గోవెల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవెంకటేశ్వర అరవింద్‌కంటి ఆసుపత్రికి 25 లక్షల రూపాయలు విలువ చేసే రవాణా వాహణాన్ని విరాళంగా అందజేశారు. స్థానిక అలిపిరి బైపాస్‌రోడ్డులోని అరవింద హాస్పటల్ వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో అరవిందో ఫార్మఫౌండేషన్ ఎండి నిత్యానందరెడ్డి చేతులు మీదుగా అరవింద ఆసుపత్రి యాజమాన్యానికి అందించారు. ఈ సందర్భంగా కె.నిత్యానందరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజలకు సకాలంలో మెరుగైన ఉచిత కంటి వైద్యం అందించాలనే సంకల్పంతోనే ఈ వాహనాన్ని అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం దాతకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో అరవింద ఆసుపత్రి జిఎం కేశవకుమార్., డాక్టరు శ్రీనాధ్, వాసుదేవరెడ్డి, బండి చిరంజీవిరెడ్డి పాల్గొన్నారు.

భక్త కవయిత్రి వెంగమాంబకు నివాళి

ప్రజాశక్తి - వరదయ్యపాళెం

శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక 'శ్రీవాణి', శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సంయుక్తంగా శనివారం మహిళా విశ్వవిద్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రఖ్యాత కవయిత్రి, తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రగాఢ భక్తురాలు మాతశ్రీ తరిగొండ వెంగమాంబ భక్తి సాహిత్య స్వరాంజలి కార్యక్రమం సంగీత, సాహిత్య ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎస్వీబీసీ ఛానల్ చైర్మన్ డా. సాయికష్ణ యాచేంద్ర, టీటీడీ శ్వేతా మాజీ డైరెక్టర్ భూమన్, శ్రీకష్ణదేవరాయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య భూమన కుసుమ కుమారి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దేపూరి భారతి, కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొలకలూరి మధు జ్యోతి, వెంగమాంబ రీసెర్చ్ స్కాలర్ గంధం శంకర్రావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్వాగతం పలికారు.

గురుమూర్తిని మెజార్టీతో గెలిపించాలి

ప్రజాశక్తి - నారాయణవనం

సత్యవేడు ఎంఎల్ఏగా బరిలో ఉన్న ఎం.గురుమూర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పిఎల్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో సత్యవేడు నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఫిబ్రవరి 3న అనంతపురంలో జరిగే 'సిద్ధం' పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. సన్నాహక సమావేవం ఈనెల 29న సోమవారం తిరుపతిలో నిర్వహిస్తామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ గురుమూర్తి రానున్న ఎన్నికల్లో సత్యవేడు అసెంబ్లీ స్థానానికి పోటీ పడుతున్నారని, నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో గురుమూర్తి విజయానికి కృషి చేయాలన్నారు.

మహిళా సాధికారిత స్ఫూర్తినిచ్చేలా కూడలి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మహిళా సాధికారిత స్ఫూర్తినిచ్చేలా వివిధ వత్తుల్లో రాణిస్తున్న 8మంది మహిళల విగ్రహాలను తిరుపతి శ్రీ పద్మావతి మహిళా యూనివర్శిటి కూడలిలో ఏర్పాటు చేస్తున్నట్లు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. మహిళా యూనివర్సిటీ కార్నర్ వద్ద జరుగుతున్న ఫ్రీ లెఫ్ట్, సుందరీకరణ పనులను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ శనివారం పరిశీలించారు.

మబ్బు సూర్యనారాయణరెడ్డికి జీవితసాఫల్య పురస్కారం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రముఖ వ్యాపారవేత్త, తాజ్ హోటల్ అధినేత మబ్బు సూర్యనారాయణ రెడ్డికి సౌత్ ఇండియా హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ (ఎస్ఐహెచ్ఆర్ఏ) ప్రతిష్టాత్మకమైన జీవిత సాఫల్య పురస్కారం అందజేసింది. ఈ సందర్భంగా తిరుచానూరు రోడ్డు వద్దనున్న తాజ్ హోటల్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 21వ తేది విశాఖపట్టణంలో జరిగిన కార్యక్రమంలో తనకు ఈ అవార్డును అందజేయడం సంతోషంగా ఉందన్నారు. మబ్బు వెంకటేశంరెడ్డి, మునిలక్ష్మీ దంపతలుకు 1946లో తిరుపతిలో జన్మించానని తెలిపారు. ఇక్కడ విద్యాబాస్యం పూర్తి చేసి సొంత వూరులోనే స్థిరపడాలనే ఆశయంతో కొంత మంది బంధువర్గం (మాజీ తిరుపతి ఎంఎల్‌ఏ మబ్బు రామిరెడ్డి, మరో ఇద్దరితో)తో కలిసి తిరుపతి కోనేటికట్ట వద్ద లక్ష్మీనారాయణ భవన్‌ను స్థాపించామన్నారు. హోటల్‌రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ 1976లో ఎపిఎస్ఆర్‌టిసి బస్టాండు సమీపంలో సొంతంగా హోటల్ విక్రమ్‌ను స్థాపించామన్నారు. తిరుపతికి యాత్రికుల తాకిడి పెరుగుతున్న దృష్ట్య 1986లో రామానుజ సర్కిల్ సీమపంలో కొంత స్థలం తీసుకుని, 1996లో తిరుపతిలో మొట్టమొదటిసారిగా 3స్టార్ హోటల్‌గా హోటల్ బ్లిస్‌ను స్థాపించామన్నారు. తమ సర్వీసును గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ 3స్టార్ హోటల్ అవార్డులను ఏడు పర్యాయాలు అందజేశారని గుర్తు చేశారు. తిరుపతి విస్తరిస్తుందని గమనించి తిరుచానూరు వద్ద 1990లోనే తనపల్లిక్రాస్ పక్కన 4 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేశానని తెలిపారు. 2019లో ఆ ప్రాంతంలో 5స్టార్ హోటల్ తాజ్‌ను నెలకొల్పానని వెల్లడించారు. 1965 నుంచి ఇప్పటి వరకు సుమారు 59 సంవత్సరాల పాటు హోటల్ ఇండస్ట్రీని నమ్ముకుని తన కుమారులు ఎంకె.రాజశేఖర్‌రెడ్డి, ఎం.బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ చదివినా హోటల్ బిజినెస్ రంగంలో ప్రోత్సహించానన్నారు. తన ఎదుగుదలలో తన భార్య మబ్బు రాజ్యాలక్ష్మీ ప్రోత్సాహం మరవులేనిదని తెలిపారు. వ్యాపార రంగంతో పాటు కొన్ని దశాబ్దాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నాని తెలిపారు. దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, బధిరులకు వినికిడి యంత్రాలు, అంధులకు చేయూత నివ్వడం, మబ్బు సూర్యానారాయణరెడ్డి ట్రస్ట్ ద్వారా మహిళా సాధికారతతో బాగంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ, కుట్టుమిషన్లు కుట్టడం, ఉపాధి కల్పించడం, క్రీడా రంగంలో పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి క్రీడా సామాగ్రిని అందించడం, కళాకారులను ప్రోత్సహించడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. తన ఎదుగుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభంజనం మొదలయ్యింది : చింతామోహన్

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

ఏపీలోనూ ఇచ్ఛాపురం నుంచి చిత్తూరు వరకూ కాంగ్రెస్ ప్రభంజనం మొదలయ్యిందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఉద్ఘాటించారు. తిరుపతిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ దళితుడైన కోడికత్తి శ్రీనును విడుదల చేయాలని, దుగ్గరాజుపట్నం దుఃఖరాజపట్నం అయ్యిందన్నారు. బిజెపి జిఎస్‌టితో దోచుకుంటుందన్నారు. ఈనెల 28న తిరుపతి రామతులసి కల్యాణ మండపంలో వైఎస్ షర్మిల కాంగ్రెస్ శ్రేణులతో సమావేశం అవుతారన్నారు. రానున్న ఎన్నికల్లో 175 సీట్లకు గాను 130 సీట్లు ఏపీలో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు యార్లపల్లి గోపి, పూతలపట్టు ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నేతి దీపాలు@200

ముక్కంటి సన్నిధిలో దోపిడీ చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ముక్కంటి దర్శనార్థం శ్రీకాళహస్తీశ్వరయానికి విచ్చేసే భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. బస్సు దిగడం మొదలు..స్వామి అమ్మవార్ల దర్శనం అయ్యేలోపు భక్తుల జేబులను ఖాళీ చేసేస్తున్నారు. ఆలయం వెలుపల వ్యాపారులు, లోపల దళారులు తమ హస్త లాఘవం చూపిస్తుండడంతో జేబులకు చిల్లు పడ్డాక బిక్క ముఖాలు వెయ్యడం భక్తుల వంతవుతోంది. వివరాల్లోకి పోతే...ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు విచ్చేస్తుంటారు. వీరిలో రెండు తెలుగు రాష్ట్రాల భక్తుల కంటే పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సంఖ్యే ఎక్కువగా ఉంటుంది. వీరినే లక్ష్యంగా చేసుకొని వ్యాపారులు, దళారులు రెచ్చిపోతున్నారు. సూపర్ బజార్ సర్కిల్ నుంచి, సన్నిధి వీధి వరకు రోడ్డుకి ఇరువైపులా ఏర్పడ్డ దుకాణాలు భక్తులకు నేతి దీపాలతో స్వాగతం పలుకుతున్నాయి. రెండు నేతి దీపాలు, గరికే, కర్పూరం, పసుపు దారం కలిగిన ఒక కవర్ ను రూ.200కు బలవంతంగా అంటగడుతున్నారు. దోషాలు పోవాలంటే.. దీపాలు వెలిగించిక తప్పదంటూ..లేకుంటే అరిష్టమంటూ భక్తులపై పరోక్షంగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీంతో భక్తులు రూ.50 విలువ జేసే నేతి దీపాలను రూ.200కు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఆ దీపాలు కూడా కల్తీవన్న ఆరోపణలు వస్తున్నాయి. బిక్షాల గాలిగోపురం కాశీ విశ్వేశ్వర ఆలయం వద్ద ఉన్న ఊడగ చెట్టుకు పసుపు దారాలు కట్టి, అక్కడే నీతి దీపాలు వెలిగించాలన్న నిబంధన పెట్టడంతో భక్తులు చేసేదేమీ లేక నీతి దీపాలను కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఆ నిబంధన పెట్టి చేస్తున్న నేతి దీపాల వ్యాపారంలో ఓ ట్రస్టు బోర్డు సభ్యుడి హస్తము ఉన్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. ఆయన చూసుకునే బిక్షాల గాలిగోపురం నుంచి సెల్ఫోన్ల కౌంటర్ వరకు ఇబ్బడి ముబ్బడిగా నేతి దీపాల విక్రయ దుకాణాలు వెలిసినట్లు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. ఇష్టం లేకున్నా భగవంతుడి సెంటిమెంట్ చూపి వారి చేత బలవంతంగా నేతి దీపాలు కొనుగోలు చేస్తుండడంతో తమ మనోభావాలు దెబ్బతింటున్నాయని భక్తులు వాపోతున్నారు. ఆలయం వద్ద నేతి దీపాల వ్యాపారం జోరుగా సాగుతోందన్న ఆరోపణలు వస్తున్నా ఆలయాధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. ఆలయంలోకి అడుగుపెడితే.. దోషాలు పోతాయో? లేదో? తెలియదు గానీ, జేబులు మాత్రం ఖాళీ అవుతున్నాయని భక్తులు మండిపడుతున్నారు. ఇకనైనా ఆలయ అధికారులు స్పందించి అధిక ధరలకు నేతి దీపాలు విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి:ఆర్టీవో

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించినప్పుడే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి ఆదినారాయణ అన్నారు. శనివారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని రవాణా శాఖ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు సేఫ్టీ ద్విచక్ర వాహన ర్యాలీని రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ముత్తంశెట్టి సునీల్ చక్రవర్తి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. పిల్లలు అడిగిన ఖరీదైన వాహనాలను తీసివ్వడంతో పాటు వారికి భద్రత విషయాలను తెలుపుతూనే హెల్మెట్ వాడకం అలవాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సుబ్రమణ్యం, కుసుమ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉద్యమాల ఆయువుపట్టు అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఐసిడిఎస్ పరిరక్షణ, అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యూటి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధ సంస్థ) చేపట్టిన సమ్మె సఫలం అయ్యింది. 42 రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర కమిటి పిలుపు మేరకు అంగన్‌వాడీలు, హెల్పర్లు విధులు బహిష్కరించి సమ్మె చేపట్టిన విషయం విదితమే. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 34 మండలాల్లో, 12 ప్రాజెక్టులు, 102 సెక్టర్ల పరిధిలో 3103 సెంటర్లలో పని చేస్తున్న 2412 మంది అంగన్‌వాడీ వర్కర్లు, 2049 మంది హెల్పర్లు, 661 మంది మినీ వర్కర్లు సమ్మెలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతామన్న సిఎం హామీ నీటి మీద రాతగా మిగిలింది. సెంటర్ల నిర్వాహణకు పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితికి అంగన్‌వాడీలు నెట్టబడ్డారు. అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పేరుతో ఫుడ్‌కమీషనర్, ఎంఎస్‌కె, ఎంఆర్ఓ, ఎండివో, రాజకీయ నాయకులు ఇలా అనేక మంది విజిట్ల పేరుతో అంగన్‌వాడీలను అవమానిస్తూ, వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. అంగన్‌వాడీలకు ప్రభుత్వ హామీ మేరకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి ఇవ్వాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించాలని, హెల్పర్లకు ప్రమోషన్ వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, ప్రమోషన్లో రాజకీయ జోక్యం అరికట్టాలని నినాదాలు చేస్తూ సమ్మె కొనసాగించారు.

తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ఒకటి, రెండు రోజుల తర్వాత అధికారులు ఒత్తిడి ప్రారంభించారు. సమ్మె ప్రారంభమైన వారం రోజులకు ఒత్తిడి మరింత తీవ్రమైంది. ఎస్మా ప్రయోగించింది.చివరకు అంగన్‌వాడీలను తొలగించి, కొత్తవారిని తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రాణం పోయినా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఉద్యమం ఆపబోమని అంగన్‌వాడీలు మొక్కువోని దీక్షతో పట్టుబట్టారు. 22వ తేది ఛలో విజయవాడకు పిలుపునిచ్చారు. అంతే ప్రభుత్వం తన కర్కశత్వాన్ని బయటపెట్టింది. అర్థరాత్రి దీక్ష శిబిరంలో ఉన్న మహిళలను పురుష పోలీసులచేత అరెస్టులు చేయించారు. రోడ్లపై ఈడ్చుకుంటూ వెళ్లి వ్యాన్లలో కుక్కారు. రాష్ట్ర మొత్తం నిద్రిస్తున్న సమయంలో ఖాకీల ద్వారా దాడులు ముమ్మరం చేశారు. తిరుపతి జిల్లాలో తిరుపతి కేంద్రంగా సుమారు 200 మంది అంగన్‌వాడీలను పోలీసులు అరెస్టు చేసి రహస్యంగా నిర్బంధించారు. కనీసం ఆహారం, మంచినీళ్లు ఇవ్వలేదు. మరుగుదొడ్లకు వెళ్లేందుకు అనుమతించకుండా వేధించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలకు మద్దతు పెరగడంతో, ప్రభుత్వం దిగి వచ్చింది. అంగన్‌వాడీ సంఘాల నాయకురాళ్లతో మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణరెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ కమీషనర్ జయలక్ష్మీ ఆద్వర్యంలో చర్చలు జరిపారు. ఎట్టకేలకు అర్ధరాత్రి 11.30 గంటలకు అంగన్‌వాడీల సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం అంగీకరించడంతో చర్చలు సఫలం కావడంతో దీక్షలు విరమించారు. విజయోత్సవ సభలు జరుపుకుంటూనే, అంగన్‌వాడీలు విధులకు హాజరవుతూ ఉద్యమాలకు ఆయువుపట్టుగా అంగన్‌వాడీలు నిలిచారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

ప్రజాదృష్టి

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు లోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ 'ప్రత్యేక ప్రతిభావంతులకు భరోసా' శనివారం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ నిర్వహించిన ప్రత్యేక ప్రతిభావంతులకు భరోసా కార్యక్రమంలో ఎంపిక చేసిన ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం శుభ పరిణామమని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృత పరిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటేరియన్ గోపాల్ రెడ్డి క్లబ్ అధ్యక్షుడు సనత్ కుమార్ రెడ్డి, ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతుడి పాదయాత్ర

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావాలని, బాబు ముఖ్యమంత్రిగా, పులివర్తి నాని ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలవాలని ఆకాంక్షిస్తూ తిరుపతి రూరల్ మండలం పెరుమాలపల్లి గ్రామానికి చెందిన ప్రత్యేక ప్రతిభావంతుడు జీవన్ కుమార్ రెడ్డి శనివారం తిరుమలకు పాదయాత్ర చేపట్టాడు. శనివారం ఉదయం జీవన్ కుమార్ రెడ్డి శ్రీవారి మెట్టు వద్ద పూజలు నిర్వహించి అనంతరం మెట్ల మార్గం ద్వారా నడకదారిన తిరుమలకు వెళ్లి శ్రీవారిని దర్శించుకుంటానని తెలిపారు.

నేడు 'జయహో బిసి' సభ: టిడిపి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలంలో ఆదివారం ఉదయం 10 గంటలకు మండల టిడిపి ఆధ్వర్యంలో 'జయహో బిసి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు జి నరసింహ యాదవ్, టిడిపి సీనియర్ బీసీ నేత సి ఆర్ రాజన్ లు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. బీసీలను చైతన్యపరిచి , రానున్న సాధారణ ఎన్నికల్లో బీసీ లందరూ తమ పార్టీకి అండగా నిలిచేలా 'జయహో బీసీ' చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బీసీలందరూ హాజరుకావాలని పిలుపు నిచ్చారు.

తిరుపతి(మంగళం): టిడిపిలో బీసీలు అందరూ ఒక తాటిపై ఉన్నామని, ఆ ఐక్యతను దెబ్బతీయడానికి వైసిపిలోని కొందరు ప్రయత్నించడం హేయమైన చర్యని టిడిపి బీసీ సెల్ సాధికార కమిటీ నాయకులు జగన్నాథం అన్నారు. ఆదివారం తిరుపతి నగర పరిధిలోని ఓ ప్రైవేటు హోటల్లో జయహో బిసి సభను నిర్వహిస్తున్నామన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం టిడిపిలోని 28 బిసి కులాలకు సంబంధించిన వ్యక్తులు కలసికట్టుగా బీసీ కులాల అభివృద్ధికి రావలసిన నిధులు, అభివృద్ధి ప్రయోజనాల కోసం సమావేశం ఏర్పాటు చేసుకుంటే దాన్ని వక్రీకరిస్తూ ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా వేదికగా సర్క్యులేట్ చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, పెరుమాళ్ మధు, అర్జున్ యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా 'పద్మావతి' విద్యాలయం వార్షికోత్సవం

ప్రజాశక్తి-తడ: తడ మండలం లోని పులివేంద్రలో వున్న పద్మావతి విద్యాలయం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాలయ ఎండీ శివ్ కే దివాన్, కుటుంబ సభ్యులు, మేనేజింగ్ ట్రస్టీ పి యల్ లక్ష్మీ నారాయణన్ విచ్చేశారు. అతిథులకు విద్యాలయ కరస్పాండెంట్ వరలక్ష్మీ, ప్రిన్సిపాల్ సంజయ్ కుమార్ పాండ సాదర స్వాగతం పలికారు. విద్యార్థివిద్యార్థినులను సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. పిఈటి కే తనూష్, ఏ ఓ వెంకటేశ్వర్లు యాదవ్ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించి ఏ ఇబ్బందులూ లేకుండా చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'అక్రమ మైనింగ్ దారులపై చర్యలు తీసుకోవాలి'

ప్రజాశక్తి-రేణిగుంట: కరకంబాడి గ్రామ లెక్కల సర్వేనెంబర్ 153/1 146 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా మైనింగ్ చేస్తున్న సిద్దుల రవిపై మైనింగ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయాలని కరకంబాడి పంచాయతీ ఇండ్ల సాధన పోరాట సంఘం అధ్యక్షురాలు సత్యశ్రీ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి అని రేణిగుంట తహశీల్దారు ఒప్పుకున్న నేపథ్యంలో ఈ సర్వే నంబర్లు పేదలు వేసుకున్న గుడిసెలు వేసుకున్నారని, పేద ప్రజలకు ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, ఎప్పటిలోపు చేస్తారో మీడియా సమావేశం నిర్వహించి బహిరంగంగా ప్రకటించాలన్నారు. అక్రమ మైనింగ్ దారుడు సిద్దుల రవి మైనింగ్ ఉపయోగించిన హిటాచి యంత్రాలను సీజ్ చేసి సంబంధిత శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన నుంచి ఈ స్థలాలలో పేదలకు పట్టాలు మంజూరు చేస్తేనే భూ పోరాటం ఆపుతామన్నారు.

'జనాభా- విద్య' ప్రాముఖ్యతపై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని జనాభా విద్య విభాగం, సోషల్ వర్క్ సబ్జెక్టుకు విక్రమ సింహపురి యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.సునీత పాపులేషన్ విభాగంలో జనాభా విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనాభా విద్య ప్రాముఖ్యత, సంఘసంక్షేమ కార్యకర్తల వారి ప్రాముఖ్యతను గురించి పిల్లలకు వివరించారు. భారతదేశ జనాభా ప్రధాన సమస్యలైనా యువత, వృద్ధాప్య, స్త్రీ, శిశు సంక్షేమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డి సామ సుజాత, హెడ్ డాక్టర్ టి చంద్రశేఖరయ్య, అకాడమిక్ కన్సల్టెంట్లు గెస్ట్ ఫ్యాకల్టీ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

శాలివాహన కమిటీ నియామకం

ప్రజాశక్తి -తిరుపతి(మంగళం): తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ శాలివాహన కమిటీని అసెంబ్లీ ఇన్‌ఛార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో తిరుపతి పార్లమెంటు బీసీ శాలివాహన సాధికార సమితి అధ్యక్షులు ఉమాదాల తులసీరామ్ ప్రకటించారు. తిరుపతి అసెంబ్లీ శాలివాహన కమిటీ అధ్యక్షులుగా పి.రెడ్డప్ప, కార్యదర్శిగా జి.నిరంజన్, గౌరవ సలహాదారుగా కే.ధనలక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శిగా గురవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డి.లక్ష్మయ్యతో నూతన కమిటీని ఏర్పాటు చేశామని తులసీరామ్ తెలిపారు.

'ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలను నగరి నియోజకవర్గ, పుత్తూరు పట్టణంలోని స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంత్రి ఆర్కే రోజా వాలీబాల్ ఆడి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో విద్యార్థులు యువకులు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని వారిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె ఎల్ ఎన్ రెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ ఏ హరి, వైస్ చైర్మన్లు డీ జయ ప్రకాష్, డి శంకర్, వైసీపీ నాయకులు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కుక్కల బెడద ఆగేదెప్పుడో..?

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలంలోని ఎస్‌బిఆర్ పురం గ్రామ పంచాయతీలో కుక్కలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. సుమారు గ్రామంలో 500కు పైగా కుక్కలు తిరుగుతున్నాయి. ఇవి పగలు, రాత్రి తేడా లేకుండా మనుషులు, వాహన చోదకులు, పిల్లలు, వృద్ధుల వెంట పడి తరుముతున్నాయి. ఈ కారణంగా గ్రామంలోని వీధుల్లో నడిచి వెళ్లాలన్నా భయం గుప్పెట్లో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు నిల్

కుక్కలు అధికంగా వున్న ప్రదేశాల్లో సంబంధిత వైద్యుల పర్యవేక్షణలో కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేసి కుక్కల బెడదను నివారించాల్సి వుంది. అయితే గ్రామాధికారులు ఇవేమీ తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ఎస్‌బిఆర్ పురం వీధుల్లో మనుషుల కన్నా కుక్కలు అధికంగా కనిపిస్తు న్నాయి. ఇవి రాత్రి వేళల్లో మనుషుల వెంట పడి తరుము కుంటున్నాయని, పిల్లలు, వృద్ధులు, మహిళలు కుక్క కాట్ల బారిన పడి ఆందోళన చెందుతున్నారు.

ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

తమకు కుక్కల బెడద అధికంగా వుందని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులకు నంది పురస్కారాలు

ప్రజాశక్తి -రేణిగుంట : ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు తొమ్మిదిమంది జాతీయ స్థాయి నంది, సేవా రత్న పురస్కారాలను అందుకున్నారు. శనివారం హైదరాబాదు రవీంద్ర భారతిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ 43 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ పురస్కార ప్రదానోత్సవంలో రేణిగుంటకు చెందిన ఎంఏ జబ్బార్ (ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక, ధార్మిక, కళారంగ సేవకులు, ప్రోత్సాహకులు) డాక్టర్ షేక్ ఫరీద్ బాషా, హసీనాబాను జాతీయ సేవా రత్న పురస్కారం, వీరేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక రంగ కళాకారుడు ఖాదర్ బాషా షేక్, జర్నలిజం, మాస్ కమ్యూనికేటర్, ఫైన్ ఆర్ట్స్ కమ్యూనికేటర్ డాక్టర్ తుంగ యోగేష్ బాబు, లైట్ మ్యూజిక్, జానపద గాయని, మోటివేటర్ గండికోట ప్రమీల, శ్రీ నటరాజ కూచిపూడి కళామందిరం నిర్వాహకులు, ప్రముఖ నృత్య కళాకారిణి హరిత నగేష్, పుంగనూరుకు చెందిన ప్రముఖ గాయని, ఉపాధ్యాయిని, రచయిత్రి కె. గాయత్రి దేవి, గాయకులు ఎం. నారాయణస్వామి నంది పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ సినీ నటి పూర్ణిమ రత్నం, సినిమా నిర్మాతలు రామ సత్యనారాయణ, టీవీ షో ప్రొడ్యూసర్ కపిల్ దేవ్, ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞ శర్మ, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు లక్ష్మీ సామ్రాజ్యం, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్. సరోజనమ్మ, నిర్వాహకులు గుర్రం విజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నాటక, సంగీత, నృత్య, పలు సేవా రంగాలకు చెందిన 60 మందికి నంది, జాతీయ సేవా రత్న పురస్కారాలను నిర్వాహకులు ప్రదానం చేశారు.

అవార్డులు అందుకుంటున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు

ఏరియా ఆసుపత్రిలో ఆధునిక వైద్య సేవలు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఆధునిక వైద్య సేవలు అందుబాటులో తెచ్చినట్లు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తెలిపారు. నాడు-నేడు కింద నాబార్డు నిధులు రూ.12 కోట్లు వెచ్చించి పునర్నిర్మించిన ఆసుపత్రి అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. శ్రీకాళహస్తి ప్రజలతోపాటు తూర్పు మండలాల ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందాలనే గొప్ప లక్ష్యంతో 1999లో ఏరియా ఆసుపత్రి ప్రారంభమైందని తెలిపారు. ఆసుపత్రుల అభివృద్ధికి పెద్ద పీట వేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డి శ్రీకాళహస్తికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రజలు ఏరియా ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తూ ఉత్తమ సేవలందించిన డాక్టర్లను, సిబ్బందిని అభినందించి సత్కరించారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు, భాస్కర్ ముదిరాజ్, చిట్టి వేలు జయగోపాల్, పీఎం చంద్ర, శివకుమార్ యాదవ్, పఠాన్ ఫరీద్ పాల్గొన్నారు.

ఆస్పత్రి అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మధుసూదనరెడ్డి

ముగిసిన డీప్ లెర్నింగ్ స్కిల్ అడ్వాన్స్‌డ్ వర్క్ షాప్

ప్రజాశక్తి- నారాయణవనం: స్థానిక సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ సిఎస్ఈ నిర్వహించిన డీప్ లెర్నింగ్ (స్కిల్ అడ్వాన్స్ కోర్స్) ఐదు రోజుల శిక్షణ విజయవంతంగా పూర్తి అయ్యింది. ఇందులో భాగంగా నాల్గవ సంవత్సరం సిఎస్ఈ, సిఎస్ఎం, సిఎస్ఐ ఎస్‌బిటి విద్యార్థులు డీప్ లెర్నింగ్‌లోని ఎన్నో మెలకువలను ప్రముఖ కంపెనీ అనుభవం కలిగిన వారి వద్ద నేర్చుకున్నారు. ఇందులో భాగంగా కళాశాల అధినేత డాక్టర్ కొండూరు అశోక్ రాజు ఇలాంటి ఇన్నోవేటివ్ వర్క్ షాపుల నిర్వాహణకు ఎప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ పి సుబ్బరాజు , కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కెచంద్రశేఖర్ రెడ్డి , డాక్టర్ ఎం జనార్ధన్ రాజు , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జి గోపీనాథ్, సిఎస్ఈ హెచ్ఓడి అండ్ ప్రొఫెసర్ డాక్టర్ బి గీతా వాణి , సిఎస్ఐ టి హెచ్ఓడి బి రాజ కుమార్, వర్క్ షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్జి కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమలోని సృజనాత్మక శక్తిని వెలికి తీసి, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని ఉద్యోగం పొందడానికి సహాయపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీల నుంచి దాసరి అర్జున్ రెడ్డి, పురం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రముఖులు

మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉండాలి: ఎంఈఓ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు రుచికరంగా అందించాలని వంట నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే తొలగిస్తామని మండల విద్యాశాఖాధికారి మునిసుబ్రమణ్యం హెచ్చరించారు. ఆయన శనివారం మండలంలోని కాటూరు, బుచ్చినాయుడుకండ్రిగ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల్లో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. మెనూ పాటించని వారిపై తగు చర్యలు తీసు కుంటామని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: 'పిల్లలూ ఎలా చదువుతున్నారు, మీకు మధ్యాహ్నం వడ్డించే భోజన పదార్థాలు రుచికరంగా ఉన్నాయా..? బాగా చదివి మీరందరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలి..' అంటూ దొరవారిసత్రం మండల ఎంఈఓ సిహెచ్ కృష్ణయ్య వారితో సంభాషించారు. శనివారం ఆయన మండల పరిధిలోని ఆనేపూడి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా పాఠశాలకు సంబంధించిన పలు రకాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను బట్టి రోజువారి పిల్లలు పాఠశాలకు వస్తున్నారా లేదా అనే ప్రధానోపాధ్యాయురాలిని ప్రశ్నించారు. అనంతరం ఎంఈఓ' మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. పాథమిక స్థాయిలో పాఠశాలలో ఉన్న విద్యార్థులపై చదువులకు వెళ్లే లోపు అన్ని సబ్జెక్టుల్లో కనీస పరిజ్ఞానం ఉండేలా తీర్చేదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయురాలు శ్రీదేవి ఉన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంఇవో

ఎలక్ట్రికల్ కార్మికుల ర్యాలీ

ప్రజాశక్తి-పాకాల: థామస్ విద్యుత్ బల్బు కనుగొన్న దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాకాలలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి చిత్తూరు రోడ్డు కూడలి వరకు ప్రైవేట్ విద్యుత్ కార్మికులు మండల ఎలక్ట్రికల్ అధ్యక్షుడు ఎస్ సెబాస్టియన్, ఉపాధ్యక్షుడు ముని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముని కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను ప్రస్తుత ప్రభుత్వాలు కొత్త జీఓలు ప్రవేశపెట్టి కార్మికుల హక్కులను హరింప చేస్తున్నాయని వీటిని రద్దుచేసి కార్మికులకు తగిన విధంగా న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదనరావు, మండల ఎలక్ట్రికల్ సెక్రటరీ వెంకటేష్, వెంకటరామరెడ్డి, పురుషోత్తం రెడ్డి, భాస్కర్, బాలాజీ, షబ్బీర్, లోకనాథ్ సింగ్, శంకర్, కార్మికులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ప్రైవేటు ఎలక్ట్రికల్ కార్మికులు

అతివేగంతో ప్రమాదాలు: ఎంవిఐ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అతివేగం కారణంగానే రోడ్డు ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని శ్రీకాళహస్తి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర నాయుడు అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం విక్రమ్ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దామోదర్ నాయుడు మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్ల నిత్యం రహదారి ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయని తగిన జాగ్రత్తలు పాటించి రహదారి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించా లని తెలిపారు. అనంతరం ప్రజలకు రహదారి భద్రత పై కరపత్రాలు పంపిణీ చేశారు.

వివోఏల సమావేశం

ప్రజాశక్తి -నాయుడుపేట: నాయుడుపేట సుందర్ రామిరెడ్డి భవన్ లోని సిఐటియు కార్యాలయంలో వివోఏలు జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. ఓజిలి,పెళ్ళకూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, దొరవారి సత్రం మండలాల వివోఏలు ఈ జనరల్ బాడీ సమావేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివోఏలు జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి శివకవి ముకుందా మాట్లాడుతూ వివోఏలు లకు కనీస వేతనం ఉద్యోగ భద్రత లేదని జగనన్న ప్రభుత్వం అధికారానికి రావడంతో 5000 జీతం పెంచారని ఎంతో సంతోషించామని, కానీ వెట్టిచాకిరీ చేయిస్తుండడం ఊహించలేకపోయామన్నారు. ప్రభుత్వం తరపున ఫోన్లు ఇవ్వకపోవడం కాకుండా వారి డబ్బులతో డేటాలు వేయించుకొని 30 వేలుపెట్టి పని చేయాలంటే వచ్చే వేతనం డబ్బులు కూడా చాలడం లేదని, టవరు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని రాజకీయ నాయకులు మీటింగులకు జన సమీకరణ చేయడం అనేక రకాల పనులు చేసిన పని వేతనం మాత్రం సంఘ బంధం అకౌంట్లో పడితే ఆ డబ్బు తీసుకోవడానికి అధికా రుల సంతకాల కోసం వివోఏలు జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. తిప్పలు పడుతున్నారు. వెంట నే తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటాలకు సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా జిల్లా కార్యదర్శి పి లక్ష్మీ, మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి విజయమ్మ, ఐద్వా కన్వీనర్ చంద్రకళ, వివో ఏలు సభ్యులు సుభాషినమ్మ,వజ్రమ్మ, ప్రసన్న, సుభాషిణి, సునీత, ప్రసన్న పాల్గొన్నారు.

వివోఏలు సమావేశం లో మాట్లాడుతున్న నాయకురాలు

రూ.24 లక్షలతో చిల్డ్రన్స్ పార్క్ కాంపౌండ్ వాల్ నిర్మాణం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలో చిన్న పిల్లలు సరదాగా ఆడుకోవడానికి చింతలగుంట చిల్డ్రన్స్ పార్క్‌లో మున్సిపాల్టీ జనరల్ నిధులు 24 లక్షల రూపాయలతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాలు, యువజన సర్వీసుల క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుత్తూరులో ఇప్పటికే ఒక పెద్ద పార్క్‌ను ప్రారంభించగా, వడమాలపేటలో పద్మావతి ఉద్యానవనం ప్రారంభించామని, నగరిలో ఫిబ్రవరి 10వ తేదీ ఒక పెద్ద పార్క్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పుత్తూరు పట్టణంలో చిన్న పిల్లల కోసం, చింతల గుంటలో చిల్డ్రన్స్ పార్కును త్వర లో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పుత్తూరు కమిషనర్ కేఎల్ఎం ఎన్ రెడ్డి, మున్సిపాల్టీ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు డీ జయ ప్రకాష్, డి శంకర్, కౌన్సిలర్ ఏకాంబ రం, ఆలయ చైర్మన్లు ప్రజా ప్రతి నిధులు, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

కాంపౌండు వాల్‌కు భూమి పూజ చేస్తున్న మంత్రి రోజా

వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి మండలం శానంభట్ల గ్రామ పంచాయతీ ప్రజలకు సురక్షితమైన శుద్ధ నీటిని అందించేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శనివారం తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ రూ 9 లక్షల రూపాయల తుడా నిధులతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను నిర్మిస్తున్నామన్నారు. పంచాయతీ అభివృద్ధికి కట్టుబడి ఇప్పటికే రూ.4 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ క్రమంలో ఆర్వో వాటర్ ప్లాంట్ స్థలదాత నరసింహా రెడ్డిని దుశ్శాలువాతో సన్మానించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జగన్నాథ రెడ్డి కుటుంబానికి వైయస్సార్ బీమా కింద మంజూరైన ఐదు లక్షల రూపాయల నగదును కుటుంబ సభ్యులకు మోహిత్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పిటిసి యుగంధర్ రెడ్డి, నర్సింగాపురం సింగిల్ విండో ఛైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, సర్పంచ్ యశోద ఎంపీటీసీ భారతి పాల్గొన్నారు.

సిఎం జగన్ పాలనలో కార్మికులకు తీవ్ర నష్టం

టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు రఘురాంరాజు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి ప్రభుత్వం తీసుకున్న ప్రభుత్వ పాలసీల ద్వారా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు రఘురాం రాజు విమర్శించారు. తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కార్మిక చైతన్య బస్సు యాత్ర శనివారం గూడూరు పట్టణ, రూరల్ పరిధిలో నిర్వహించారు. ఈ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్మిక చైతన్య బస్సు యాత్ర గూడూరుకు చేరుకున్న సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్ వద్ద తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు రఘురాం రాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న ఇసుక పాలసీ ద్వారా నిర్మాణ రంగంలోని కార్మికులు తీవ్రంగా నష్టపోయా రని ఆరోపించారు. ఆనాటి నుండి నేటి వరకు వైసిపి ప్రభుత్వం నిర్ణయాల కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తనకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింధుజ, చంగల్ రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు రఘురాం రాజు

క్రైం న్యూస్

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: అనారోగ్యం, కుటుంబ కలహాల కారణంతో హాస్టల్ గదిలో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం తిరుపతి నగరంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు... తిరుపతి జిల్లా పనపాకంకు చెందిన జయంతి కుమార్తె ప్రశాంతి(17) తిరుపతిలోని డిబిఆర్ రోడ్డులోని ఓ ప్రయివేట్ విద్యాసంస్థలో ఇంటర్ ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఇటీవల ఆమెకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కొంత ఇబ్బంది కరంగా ఉండేది. ఈ నెల 22వ తేది ఇంటికి వెళ్లిన బాలిక 25వ తేది తిరిగి హాస్టల్‌కు వచ్చింది. 26వ తేది సాయంత్రం ఇంటి వద్ద చిన్నపాటి గొడవ జరగడంతో బాలిక అమ్మమ్మ ఆ విసయాన్ని విద్యార్థికి ల్యాండ్‌ఫోన్ ద్వారా తెలిపింది. మనస్థాపం చెందిన బాలిక శనివారం ఉదయం తోటి విద్యార్థులతో కలిసి అల్పాహారం ముగించి, గదిలో పని ఉంది అని వెళ్లి, ఎవ్వరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అర్ధగంట అయినా విద్యార్థి రాకపోవడంతో హాస్టల్ సిబ్బంది గదిలోకి వెళ్లి పరిశీలించారు. అప్పటికే ఆమె ఫ్యానుకు వేలాడుతు ఉండడంతో హాస్టల్ అధికారులు, సిబ్బంది కలిసి ఆమెను ఉరితాడు నుంచి తొలగించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, సమీపంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. విషయం తెలుసుకున్న ఈస్టు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, ఆత్మహత్య చేసుకున్న గదిని పరిశీలించి, మృతురాలు రాసిన సూసైడ్ లేఖను స్వాదీనం చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మీడియాలో స్త్రీ పాత్ర ఎంతో ఉన్నతం

ప్రజాశక్తి - క్యాంపస్: మీడియాలో స్త్రీ పాత్ర ఎంతో ఉన్నతమైందని ఫ్రంట్ లైన్ ఎడిటరు వైష్ణ రాయ్ పేర్కొన్నారు. గొట్టిపాటి సింధు, విమల, సుబ్బారావుల జ్ఞాపకార్థం ఆంగ్ల శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్మారక ధర్మనిధి సదస్సు-3 కు ప్రొఫెసర్. వి. ఉమ అధ్యక్షత వహించారు. ఈ సభ కు ముఖ్య వక్తగా విచ్చేసిన వైష్ణ రాయ్ 'మీడియా ఉన్నతిలో మహిళా పాత్ర'పై వివరించారు. ఆంగ్ల సాహిత్యం లోని షేక్స్పియర్ 7 స్టేజెస్ ఆఫ్ లైఫ్ ని మీడియా చరిత్రతో పోలుస్తూ 7 ఏజ్స్ ఆఫ్ గ్రోత్ ఆఫ్ మీడియా అంటూ వారు ప్రసంగించారు. మీడియాలో స్త్రీ పాత్ర నాటి నుండి నేటికి ఎలా అభివృద్ధి చెందిందో ప్రస్తావించారు. మీడియా విశిష్టతను కొనియాడుతూనే ఆ రంగంలోని లోపాలను దానిపై ఉండే రాజకీయ ప్రభావాన్ని అలానే మీడియాను కాపాడుకోవడంలో ప్రజల పాత్రను సోదాహరణంగా గుర్తుచేశారు. మీడియాను అసత్యప్రకటనవైపు తీసుకెళ్లకుండా వుండే బాధ్యత యువతదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా మత్యం రోహిత్

ప్రజాశక్తి - తిరుపతి: హైకోర్టు శుక్రవారం విడుదల చేసిన సివిల్ జడ్జి ఫలితాలలో ఓపెన్ క్యాటగిరిలో జూనియర్ సివిల్ జడ్జిగా బంగారుపాలెం మండలం ముంగరమడుగు గ్రామానికి చెందిన మత్యం రోహిత్ ఎన్నికయ్యారు. ఇతని అభ్యాసం ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు బంగారు పాలెం లోని సరోజినీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు తిరుపతిలోని బ్రిలియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో, ఇంటర్మీడియట్ విజయవాడలోని చైతన్య కళాశాలలో కొనసాగింది. లా చదువు డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ తిరుపతిలో 2022 లో లా పూర్తి చేశారు. తిరుపతిలో న్యాయవాదిగా ప్రాక్టీస్ కొనసాగిస్తూ ఏపీ హైకోర్టు 2023లో నిర్వహించిన సివిల్ జడ్జ్ పరీక్షలలో విజయం సాధించి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికవడం పట్ల తమ స్వగ్రామం ముంగరమడుగు లో కుటుంబ సభ్యులు గ్రామస్తు సంబరాలు నిర్వహించి రోహిత్ కు అభినందనలు తెలిపారు. ఆయన తండ్రి దేవానంద తిరుపతిలోని లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ విభాగంలో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

తెలుగు సినిమా భక్తి పాటల సాహిత్యం మధురం : విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : తెలుగు సినిమా భక్తి పాటల్లో సాహిత్యం ఎంతో మధురంగా ఉంటుందని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్ వి యు విశ్రాంత తెలుగు ఆచార్యులు టిటిడి దేవస్థానం కళ్యాణోత్సవ స్పెషల్ ఆఫీసర్ ఆచార్య విగ్రహణం చంద్రశేఖర్ రెడ్డి రచించిన తెలుగు సినిమా భక్తి పాటలు గ్రంధాన్ని శనివారం ఎస్వీయూ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో విసి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి సప్తతి శుభ సందర్భంగా ఈ గ్రంథావిష్కరణ నిర్వహించడం, తెలుగు సినిమా భక్తి పాటలలో ఎంతో సాహిత్యం దాగి ఉందన్నారు. ప్రజల్లో భక్తి భావం పెంపొందించడానికి ఇలాంటి భక్తి పాటలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. సభాధ్యక్షులు తెలుగు అకాడమీ పూర్వపు డైరెక్టర్, కార్యక్రమంలో ఎస్వీయూ పూర్వపు రిజిస్ట్రార్ ఆచార్య జే. ప్రతాపరెడ్డి, ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆచార్య పేట శ్రీనివాసరెడ్డి, ఆచార్య పాపారావు, ఎస్వియు పాలక మండలి సభ్యులు ఆచార్య భూమన సుగుణ రెడ్డి, ఆచార్య పి నరసింహారెడ్డి, తెలుగుశాఖధ్యక్షులు ఆచార్య రాజేశ్వరమ్మ, కే మునిరత్నం, ఆదినారాయణ రెడ్డి, భూమన జనార్దన్ రెడ్డి, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్స్ ఫర్డ్ విద్యార్థినికి బంగారు పతకం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న పి రిషిత మూడు విభాగాల్లో బంగారు, రజత , కాంస్య పతకాలను సాధించినట్లు కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని రిషిత ఆరంజ్ గ్లోబల్ సైన్సు ఒలింపియాడ్ 2023 -24 పోటీల్లో బంగారు పతకం సాధించడంతో పాటు గణిత పోటీల్లో రజత పతకం, వ్యాసరచన పోటీల్లో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని రిషితను, వారి తల్లిదండ్రులు శంకర్ ,ప్రవీణ లను అభినందించారు.

వర్షానికి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి -తొట్టంబేడు: మిచౌంగ్ తుపానుతో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి కోరారు. తొట్టంబేడు మండల పరిధిలోని కొత్తకండ్రిగ, చిట్టత్తూరు, కంచనపల్లె రహదారిని శనివారం ఆయన పరిశీలించారు. మిచౌంగ్ తుపాను కారణంగా కొత్తకండ్రిగ, చిట్టత్తూరు, కంచన పల్లి మధ్యలో శ్రీకాళహస్తి- కాలంగి ప్రధాన రహదారి లో పలు చోట్ల రహదారి బాగా దెబ్బ తిందన్నారు. ఈ కారణంగా ఈ రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కొత్తకండ్రిగ-కంచనపల్లె మార్గంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూడా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఇదే మండలంలోని గుండేలిగుంట, చోడవరం, చేమూరు, చియ్యవరం, కాసరం మార్గంలో రహదారి దెబ్బతిందన్నారు. రోడ్లు దెబ్బతిని సుమారు 50 రోజులు అవుతున్నా సంబంధిత శాఖ అధికారులు మరమ్మతులకు చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని కలవగుంట భరత్ రెడ్డి కోరారు.

దొంగ ఓట్లు పట్టిస్తే మాపై కేసులా?: టిడిపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగరపాలక సంస్థ ఎన్నికలలో అధికార పార్టీ కార్పొరేటర్ల గెలుపు కోసం పోలింగ్ బూత్ ల వద్ద దొంగ ఓట్లు వేస్తున్న వారిని గుర్తించి పట్టించినందుకు తమపై కేసులు బనాయించారని, ఇన్నేళ్ల రాజకీయంలో ఏనాడు ఇటువంటి దారుణమైన ఘటన చూడలేదని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలని తమ వంతుగా దొంగ ఓట్లను గుర్తించడం తప్ప అని, ఇప్పుడు అక్రమంగా కేసులు బనాయించి కోర్టు సమన్లు పంపించారని అన్నారు. ఫిబ్రవరి 14వ తేదీ కోర్టుకు తప్పనిసరిగా హాజరు కావాలని సమయంలో పేర్కొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీధర్ వర్మ, శాంతియాదవ్, కృష్ణయాదవ్, వెంకీ, యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

'పనికి తగ్గ పారితోషికం ఇవ్వాలి'

ప్రజాశక్తి - బాలాయపల్లి : ఎండియు ఆపరేటర్లకు పనికి తగ్గ పారితోషికం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య ఎండియు ఆపరేటర్ల యూనియన్ బాలాయపల్లి మండల అధ్యక్షుడు బి కృష్ణయ్య ఆధ్వర్యంలో తహశీల్దారుకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగనవాడీ, మిడ్ డే మీల్స్ కు సంబంధించి గత ఏడాది నుంచి కమీషన్ ఇంతవరకు చెల్లించలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కేజీకి రూ 1.50 పైసలు చెల్లించకుండా సాకులు చెబుతూన్నారని తెలిపారు. రూ.10 పైసలు చెల్లించడం దారుణ మన్నారు. డీలర్లకు ఒక్క రూపాయి చెల్లిస్తున్నారని తెలిపారు. వ్యానులకు పెట్రోల్ ఖర్చులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి నుంచి అంగనవాడీ కేంద్రాలకు మిడ్ డే మీల్స్ కు సంబంధించి సరుకులు పంపిణీ చేయకుండా బహిష్కరిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 67 మంది ఎం డి యు ఆపరేటర్లు మృతి చెందారని, వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబాలకు రూ 5 లక్షలు ఎక్స్‌గ్రేషన్ ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాయపల్లి ఎమ్ డి యు ఆపరేటర్లు ఎన్ గంగారావు, బి గోపి, ఎం నాగరాజు, కే మహేష్, మోరవనేను భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.